

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త


## త్యాగానికి ప్రతీక బక్రీద్

**జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వేమిరెడ్డి**



**నెల్లూరు రూరల్, జూన్ 6, ప్రభాతవార్త** దానధర్మాలకు, త్యాగాలకు ప్రతీకగా నిలిచే బక్రీద్ సందర్భంగా ప్రతి ముస్లిం సోదరులపై అల్లా ఆశీసులు మెండుగా ఉండాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆకాంక్షించారు. శనివారం వారం బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరసోదరీ మణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉన్నదాంట్లోనే ఇతరులకు కొంచెం పంచిపెట్టే దాతృత్వ స్ఫూర్తిని బక్రీద్ చాటుతోందన్నారు. దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని, బక్రీద్ పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఆదివారం కీ.శే.శ్రీ ఆనం వెంకటరెడ్డి విగ్రహ పునః ఆవిష్కరణ

**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త-వైద్యం** ప్రజా నాయకులు మాజీ మంత్రి, దివంగత శ్రీ ఆనం వెంకటరెడ్డి గారి విగ్రహ పునః ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సింహపురి సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం 9:30 గంటలకు సింహపురి సేవాసమితి వారి ఆధ్వర్యంలో నెల్లూరు నగరం రామలింగాపురం"ఆనం వెంకట రెడ్డి సెంటర్" నందు విగ్రహ పునః ఆవిష్కరణ.. కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమానికి ఆనం కుటుంబ అభిమానులు, నెల్లూరు నగర ప్రముఖులు, ఆత్మీయులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. రాష్ట్ర శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి క్యాంప్ కార్యాలయం, నెల్లూరు.

## టిడ్కో చైర్మన్ వేములపాటిఅజయ్‌కి ఘనస్వాగతం



**నెల్లూరు, జూన్ 6 ప్రభాతవార్త -విద్య :** రెండు రోజుల పర్యటన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన జనసేన జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్‌కి రేణిగుంట విమానాశ్రయంలో జనసేన పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఘజమాలలతో శాలువాలు కప్పి వేములపాటిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేములపాటి మాట్లాడుతు ఇటీవల పెహలాగావ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన నెల్లూరుజిల్లా కావలి చెందిన మధుసూదన్ కుటంబానికి తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సొంత నిధుల నుండి రూ.50ల నగదును ప్రకటించారని, ఆ చెక్కును బాధిత కుటుంబానికి అందించేందుకు తాము జిల్లాకు రావటం జరిగిందన్నారు. అనంతరం రేణిగుంట నుండి వేములపాటి బారీ కాన్వాయ్‌తో నెల్లూరుకు చేరుకున్నారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్,కోర్ కమిటి సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్, సుందరరామిరెడ్డి, జమీర్, కోవూరు నాయకులు హరిరెడ్డి, శేఖర్, ఏటూరి రవికుమార్, ప్రశాంత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం బక్రీదు శుభాకాంక్షలు



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త - వైద్యం** బక్రీదు పర్వదినాన్ని పురష్కరించుకుని ముస్లిం సోదరులందరికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి బక్రీదు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగాలకు ప్రతీక అయిన ఈద్ అల్ అదా (బక్రీద్) పండుగను ముస్లింలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ దేవునిపై విశ్వాసం ఉంచి సన్మార్గంలో జీవించాలని ఈద్ అల్ అదా తెలియజేస్తుందని తమకు ఉన్న దాంట్లో నుంచి ఇతరులకు పంచి పెట్టే దాతృత్వ స్ఫూర్తిని బక్రీద్ కలుగజేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని ముస్లింలందరూ ఈ పండుగను సంతోషంగా జరుపు కోవాలని,రాష్ట్ర ప్రజలపై,ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పై ఆ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## సోమిశెట్టి కుటుంబానికి 50 లక్షల రూపాయలు అందచేసిన పవన్ కళ్యాణ్

### చెక్కులను అందచేసిన పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్



**కావలి, జూన్ 6 ప్రభాతవార్త** పహల్గామ్ ఉగ్రదాడిలో మృతిచెందిన జనసేన క్రియాశీలక సభ్యులు స్వర్గీయ సోమిశెట్టి మధుసూధన్‌రావు కుటుంబానికి జనసేన అద్యక్షులు పవన్‌కళ్యాణ్ 50 లక్షల రూపాయల చెక్కును పర్యాటకశాఖామంత్రి కందుల దుర్గేష్ ద్వారా అందచేశారు. శుక్రవారం మంత్రి దుర్గేష్, ఎపిటిట్కో చైర్మన్ వేములపాటి అజయ్‌లు కావలిలోని మధుసూధన్‌రావు నివాసానికి వెళ్లి చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. మధుసూధన్‌రావు కుటుంబానికి జనసేన అద్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పరామర్శించి ఆయన స్వీయ నిధులనుంచి పిల్లల చదువులకోసం 50 లక్షల రూపాయలు ప్రకటించడం జరిగిందన్నారు. ఆ చెక్కులను శుక్రవారం సోమిశెట్టి కుటుంబసభ్యులకు అందచేయడం జరిగిందన్నారు. జనసేన కుటుంబసభ్యులకు ఈ విధంగా జరగడం దురదృష్టకరమన్నారు. 22 లక్షలు, 23 లక్షల చెక్కులను మధుసూధన్‌రావు పిల్లలిద్దరికి అందచేయడం జరిగిందన్నారు. 5 లక్షల చెక్కును ఆయన తల్లిదండ్రులకు అందచేశారన్నారు. మధుసూధన్‌లేనిలోటు తీర్చలేనిదన్నారు. బిడ్డల చదువులకై పవన్‌కళ్యాణ్ పంపిన ఆర్థిక సహాయం ఉపయోగించి వారిని వృద్ధిలోకి తీసుకురావాలని ఈ కుటుంబానికి జనసేన ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఏ సహాయం కావాలన్నా ఫోన్ ద్వారా తెలియచేయవచ్చునన్నారు. ఈ సందర్భంగా సోమిశెట్టి మధుసూధన్‌రావు సతీమణి మాట్లాడుతూ ఎంతో మంది నాయకులను చూశాము. పవన్‌కళ్యాణ్‌లాంటి నాయకుడిని చూడలేదు. చెప్పింది చెప్పినట్లుగా చేశారన్నారు. ఈ చెక్కుల విభజనలో ఆయన ఆలోచించిన విధానం మా మనసులకు ఎంతగానో హత్తుకుందని తెలిపారు. నా బిడ్డల చదువులకు ఏ విధంగా ఆర్థిక సహాయం పవన్‌కళ్యాణ్ చేశారో అదేవిధంగా తన బిడ్డలు భవిష్యత్తులో వృద్ధిలోకి వచ్చిన తర్వాత వారి చేతకూడా సమాజానికి, జనసేనపార్టీ తరఫున బిడ్డలు ఉపయోగపడేటట్లు చూస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్, జిల్లా కార్యదర్శి సమ్మన వెంకటసుబ్బయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి, సీనియర్ నాయకులు నెల్లూరు కార్పొరేషన్ సభ్యుడు నూనె మల్లికార్జునయాదవ్, లీగల్‌సెల్ నాయకుడు శ్రీరాం, బెల్లపు సుధామాధవ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, హేమచంద్రయాదవ్, మహేష్‌శర్మ, టిడిపి పట్టణ మాజీ అద్యక్షులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆనం వెంకటరెడ్డి కాంస్యవిగ్రహ పునఃప్రతిష్టను విజయవంతం చేయండి



**నెల్లూరు, జూన్ 6 ప్రభాతవార్త-విద్య** 8న నగరంలోని స్దానిక ముత్తుకూరుగేట్ సెంటర్‌లో ఫ్లైఓవర్ వద్ద అతిరధ మహారధుల సమక్షంలో ఏర్పాటుచేయనున్న ఆనం వెంటకరెడ్డి కాంస్య విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమాని నిర్వహించనున్నామని అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయ్యాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనం రంగమయూర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్ధానిక స్టోన్‌హౌస్‌పేటలోని నెల్లూరు జిల్లా రైస్ కాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ కార్యాలయంలో నాయకులు శేగు షన్ముగరావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనం ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. నగరంలో ప్రజలకు ఎంతో సేవ చేసిన ఆనం వెంటకరెడ్డి విగ్రహాన్ని గతంలో ముత్తుకూరు గేట్ సెంటర్‌లో ఏర్పాటుచేశామన్నారు. రాను రాను నగరం అభివృద్ధి చెందటం, మౌళిక వసతులు కల్పించాల్సిన అవసరం రావటం, ఫ్లైఓవర్ నిర్మాణం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఆ విగ్రహాన్ని అధికారుల అభ్యర్ధన మేరకు తాత్కాలికంగా తొలగించటం జరిగిందన్నారు. నేడు ఫ్లైఓవర్ పూర్తి అయి జాతికి అంకింతం అయిన తరుణంలో 8న మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర,ఎంపి బీదా మస్తాన్‌రావువంటి అతిరధ మహారధుల సమక్షంలో పార్టీలకు అతీతంగా సింహపురి వాణిజ్య మండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నామని అందరూ పాల్గొని విజయంతం చేయ్యాలని ఆయన కోకారు. ఆర్యవైశ్యమహాసభ రాష్ట్ర నాయకులు, శేగుషణ్ముకరావు మాట్లాడుతు ఆనం కుటుంబంతో తమకు ఎంతో సత్ సంబందాలు ఉన్నాయన్నారు. ఆనం వెంకటరెడ్డి కాంస్య విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రామన్ని నిర్వహించటం సంతోషంగా ఉందనితెలిపారు. కుల, మత, పార్టీలకు అతీతంగా ఈ విగ్రహ ఆవిష్కరణను అందరూ పాల్గొని విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. అలాగే ఆర్యవైశ్యులకు ఆరాధ్యులైన మాజీ ముఖ్యమంత్రి కోణిజేటి రోశయ్య విగ్రహ ఆవిస్కరణకు అధికారుల నుండి అనుమతులు వచ్చేలా చేయ్యాలని ఆయన విజ్ఞపి _చేశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు ఆనం రంగమయూర్‌ని శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ మోహన్‌రావు, ఎంపీ ఆంజనేయులు, దాసా లక్ష్మీనారాయణ, బవనాసి సురేష్, కోటా సత్యనారాయణ, సోమిశెట్టి రమేష్, శేఖర్‌బాబు, శేషయ్య ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

**ఇంచార్జ్ కలెక్టర్ కే కార్తీక్**



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 6, ప్రభతవార్త** జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ కే కార్తీక్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. దానధర్మాలకు, త్యాగాలకు ప్రతీకగా నిలిచే పండుగల్లో బక్రీద్ పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, జిల్లాలోని ముస్లింలందరూ భక్తి శ్రద్ధలతో ఆనందంగా బక్రీద్ పండగ జరుపుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరిపై ఆ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండి అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.




## విచ్చలవిడిగా రోడ్ల పక్కన చికెన్ వ్యర్థాలు



**దగదర్తి, జూన్ 6, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన దగదర్తి గ్రామంలో దగదర్తి నుంచి సున్నబట్టి పోయే ఆర్అండ్‌బి రోడ్డు పక్కన ఆనుకుని చికెన్ షాపు వాళ్లు చికెన్ వేస్ట్ పడవేస్తున్నారు. అటుగా పోయే వాహనదారులు అయితే ఏమి పొద్దునే నడక నడిస్తే ఆరోగ్యానికి మంచిదని నడిచిపోయే వారికి భయంకరమైన దుర్వాసన ముక్కులు మూసుకొని పోవాల్సిన పరిస్థితి వస్తుంది. దాని మీద విపరీతమైన ఈగలు, దోమలు వాలి మనుషులు మీదకు వాలుతున్నాయి. దాని వల్ల రోగాల భారిన పడతామేమోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. అంతే కాకుండా చికెన్ వేస్ట్ తినేదానికి కుక్కలు వచ్చి అవి అరుసుకుంటూ అటు మనుషులు మీదకి, టూ వీలర్స్ నడిపే వారిమీదకి రావడంతో బైక్‌పై నుంచి పడి దెబ్బలు తగిలిన వారు ఉన్నారు. అటుగా పోవాలంటే భయపడిపోతున్నారు. అంతే కాకుండా కరెంట్ ఆఫీసుకి ఎమ్మార్వో ఆఫీస్‌కి సమీపంలో ఉన్న వారు పట్టించుకోవట్లేదు దయచేసి అధికారులు పట్టించుకొని చికెన్ షాపు వాళ్లకు చెప్పి రోడ్డుకి దూరంగా పడవేసేటట్లుగా చూడాలని మార్నింగ్ వాకర్స్, వాహనదారులు కోరుతున్నారు.

## విత్తన శుద్ధి ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి



**దగదర్తి, జూన్ 6, ప్రభాతవార్త :** విత్తన శుద్ధి ప్రాముఖ్యతను ప్రతి ఒక్క రైతు తెలుసుకోవాలని పొదలకూరు పరిశోధన స్థానం శాస్త్రవేత్త సురేఖాదేవి తెలియజేశారు. శుక్రవారం కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలంలో గల చెన్నూరు గ్రామం నందు కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన విభాగ శాస్త్రవేత్త కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. వేప నూనె వినియోగం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. వరి వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి విచ్చేసిన శాస్త్రవేత్త లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ వరి కొత్త వంగడాలను వాటి యొక్క గుణగుణాలను వివరించారు. అలాగే రైతుల సమస్యల గురించి తెలుసుకొని వాటికి తగిన సలహాలు సూచనలు తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ అగ్రికల్చర్ అధికారి చక్రవర్తి భూసార పరీక్షల ఆధారంగా పంటలలో వేయవలసిన ఎరువులమోతాదు, పంటలలో వాడవలసిన పోషకాలు వాటి ఉపయోగాల గురించి వివరించారు. రైతులు శాస్త్రవేత్తలలో వారి సందేహాలను వివరించి పరిష్కారాలను తెలుసుకున్నారు.

## షైనింగ్‌స్టార్స్ ప్రతిభా అవార్డులకు ఎంపికైన లుంబిని విద్యార్థులు



**చేజర్ల జూన్ 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్‌స్టార్స్ ప్రతిభ అవార్డు 2025 చేజర్లలలోని లుంబిని విద్యాలయం విద్యార్థులు ఎంపికైయ్యారు. షేక్ అఫ్రీన్‌తాజ్, అనూష . లహరి, వెంకటసాయి చరణ్‌రెడ్డి, నికిత ,సాయిరోహిత, విద్యా స్వరూఫిణిలు ఎంపికైయ్యారు. వీరికి ఈనెల 9 వ తేదిన జరిగే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకోనున్నారు. వీరిని లుంబిని విద్యాలయం కరస్పాండెల్లు బి.రామయ్య, బి.రమేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

## వైభవంగా అంకురార్పణ



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అంకురార్పణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాల ప్రారంభ దశను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో స్వామివారికి ప్రాతఃకాలమునే పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ అంకురార్పణ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చేవూరు కృష్ణప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

## ప్రతిభ అవార్డ్‌లలో జిపి విద్యార్థుల హవా



**రాపూరు,జూన్6ప్రభాతవార్త :** రాష్ట ప్రభుత్వం పదవ తరగతి ఉత్తమ పలితాలు సాధించిన వారికి ఇచ్చే ప్రతిభా అవార్డులలో రాపూరులోని జి.పి నరసింహం ఇంగ్లీషు మీడియం హై స్కూల్ విద్యార్థుల హవా కొనసాగింది. శుక్రవారం విడుదల చేసిన ప్రతిభా అవర్డుల లిస్టులో జిపిఎన్ పాఠశాలకు చెందిన వి.సుప్రీతి, వి. గీతిక, ఎస్‌డీ మొహ్మద్ షోయాబ్, కె.శ్రీనివాసులు ఎంపికైనారు. వీరు ఈ నెల 9వ తేది నెల్లూరులో జరిగే అవార్డుల ప్రధానోత్సవంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రభుత్వం ఆందజేసే బహుమతులను అందుకోనున్నారు. ప్రభుత్వ ప్రతిభా అవార్డులకు ఎంపికైన విద్యార్థినీ, విద్యా ర్థులను పాఠశాల కరస్పాండెంట్ బి.శివకుమార్, డైరెక్టర్‌లు బి. శ్రీలక్ష్మి, బి.రమ, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## ఇంగ్లీషు ల్యాబ్ విద్యార్థులలో నైపుణ్యం



**బుచ్చి జూన్ 6 ప్రభాతవార్త :** విశ్వం ఎద్యుకేషనల్ సోల్యూషన్స్ హైదరాబాద్ వారి ప్రాజక్టు ఇంగ్లీషు ల్యాబ్.దీని ద్వారా విద్యార్థులలో ఇంగ్లీషు పట్ల ఆసక్తి మరియు చక్కగా మాట్లాడే నైపుణ్యం ఏర్పడతాయని సుధీర్ తెలిపారు. విద్యార్థులకు ఇలాంటి కొత్త కొత్త సాంకేతికతను ఉపయోగించుకొని నేర్పడం చాలా సంతోషమని ఈ సందర్భంగా గోపాలకృష్ణయ్య స్కూల్ యజమాన్యాన్ని బి.శ్రీనివాసులు అభినందించారు. ఈ కంపెనీ ట్రైనీ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వారిలో ల్యాబ్ గురించిన అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్, ప్రిన్సిఫల్ సురేక, మస్తాన్,సోమయ్య, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కలువాయిలో సర్వసభ్య సమావేశం



**కలువాయి జూన్ 6 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలాద్యక్షురాలు ఆర్ లక్ష్మీదేవి అద్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు మండలంలో జరుగుతున్న, జరగవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సమావేశం దృష్టికి తీసుకొని వచ్చారు. ఈకార్యక్రమలో కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి, దుంప రమాదేవి, ఎంపిడిఒ భవానీ, సర్పంచులు ఎంపిటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడికి కత్తిపోట్లు



**దగదర్తి, జూన్ 6, ప్రభాతవార్త :** దగదర్తి మండలం చెన్నూరు గ్రామ పంచాయతీ తిమ్మారెడ్డిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడిని గుర్తు తెలియని కొంత మంది వ్యక్తులు కత్తిపోట్లు పొడిచిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వారు నెల్లూరులోని నారాయణ హాస్పిటల్ నందు చికిత్స పొందిన నేపధ్యంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు వారిని పరామర్శించడం జరిగింది. దీనిపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించేలా తగు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు.

## భలే జ్ఞాపకాలు పుస్తక ఆవిష్కరణ



**ఉదయగిరి, జూన్ 6, ప్రభాతవార్త :** సీనియర్ పాత్రికేయులు ఉదయగిరి వాసి ఫయాజ్ భాష రచించిన భలే జ్ఞాపకాలు(జర్నలిస్టు జీవితం) అనే పుస్తకాన్ని శుక్రవారం స్థానిక పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో ఆవిష్కరించారు. ముఖ్య అతిధులు ఉదయగిరి జిల్లా సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ కే.వేణుగోపాల్‌తో పాటు జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్, ఉదయగిరి చరిత్రకారులు మాజీ జర్నలిస్టు ఖాజా, ఆధ్యాత్మికవేత్త అహ్మద్ భాషా, గాజుల తాజుద్దీన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాక్తలు మాట్లాడుతూ భలే జ్ఞాపకాలు పుస్తక సారాంశం గురించి వివరించారు. రచయిత ఫయాజ్ భాషను అభినందిస్తూ రాబోయే రోజుల్లో మరింత మంచి సాహిత్యాన్ని అందివాలని నేటి తరానికి పుస్తక పఠనం ఎంతో అవసరమని గత అనుభవాలతో కూడుకున్న భలే జ్ఞాపకాలు అనే ఈ పుస్తకం మంచి ఆదరణ పొందుతుందని తెలిపారు.

## చివరి దశకు చేరుకున్న వీఆర్సీ హైస్కూల్ ఆధునీకరణ పనులు

**- వీఆర్ హైస్కూల్లో జరుగుతున్న పనులను పరిశీలించిన పొంగూరు షరణి**
**- రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ మహాసంకల్పంతో వీఆర్ఐ స్కూల్ రేకులు మార్పు**
**- మంత్రి లోకేష్ ఆశయం అదే - పేద విద్యార్థులకు ఇంటరాక్టివ్, డిజిటల్ విద్యను అందించడమే లక్ష్యం**



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త-వైద్యం :** పేద విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించాలని మహాసంకల్పంతో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ సంకల్పించిన వీఆర్ హైస్కూల్ ఆధునీకరణ పనులు చివరి దశరకు చేరుకున్నట్లు మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరణి తెలిపారు. కార్పొరేట్ స్కూల్స్‌ని తలదన్నేలా సిద్ధమవుతున్న పేద పిల్లల పాఠశాల వీఆర్ హైస్కూల్‌ను ఆమె పరిశీలించారు. పనుల పురోగతిని అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి తరగతి గదికి వెళ్లి ఏర్పాటు చేసిన వసతులను, ఫర్నిచర్‌ను, ప్లేగ్రౌండ్‌ను పరిశీలించారు. పనులు నాణ్యవంతంగా వేగంగా చేస్తున్న ఎన్సీసీ సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా పొంగూరు షరణి మాట్లాడుతూ వెంకటగిరి రాజా గార్ల సహాయంతో వీఆర్సీని అభివృద్ధి చేశారన్నారు. 1875లో మహోన్నత ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వీఆర్సీ కి గొప్ప చరిత్ర ఉందని అన్నారు. ఎంతో మంది ప్రజా ప్రతినిధులను, వ్యాపార వేత్తలను, మేధావులను సమాజానికి అందించిందన్నారు. అంతటి చరిత్ర ఉన్న వీఆర్సీ హైస్కూల్‌ను వైఎస్సార్‌సీపీ హయాంలో మూత వేయడం దౌర్భాగ్యమని మండిపడ్డారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి లోకేష్ సహకారంతో వీఆర్సీ పునఃప్రారంభానికి మా నాన్న నారాయణ సంకల్పించారని తెలియజేశారు. ఈ మేరకు ఆధునీకరణ పనుల బాధ్యత తనకు అప్పగించారని చెప్పారు. పేద విద్యార్థులకు ఇంటరాక్టివ్, డిజిటల్ విద్యను ఈ ఏడాది నుంచి అందించబోతున్నట్లు వెల్లడించారు. ఏపీని డిజిటల్ ఇండియా చేయాలన్నది మంత్రి లోకేష్‌బాబు ఆశయం అని తెలియజేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో దేశంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్స్‌లో ఉండే స్టాండర్స్ ఇక్కడ ఉంటాయని చెప్పారు. పీ-4 కింద ఇరవై మంది విద్యార్థుల కుటుంబాలను దత్తత తీసుకొంటున్నానని ప్రకటించారు. పేద పిల్లల కోసం జరుగుతున్న యజ్ఞంలో భాగస్వామిని కావడం అదృష్టంగా భావిస్తున్నానని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన నారాయణ విద్యాసంస్థల ఇన్‌ఛార్జీలు, ఎన్సీసీ మేనేజర్‌లు పాల్గొన్నారు.

## వేమూరి శ్రీనివాసులును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, జూన్ 6 ప్రభాతవార్త :** కావలి పట్టణ 9వ వార్డుకు చెందిన వస్త్రవ్యాపారి వేమూరి శ్రీనివాసులును వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల రోడ్డుప్రమాదానికి గురైన శ్రీనివాసులు వైద్యశాలలో చికిత్స పొంది ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని శుక్రవారం శివాలయం వీధిలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైసిపి నేతలు చెన్ను ప్రసాద్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అమరా శ్రీనివాసులు, అయ్యవారు కృష్ణారెడ్డి, వస్త్రవ్యాపారి చక్కా రాకేష్, రేమాల శ్రీధర్‌రెడ్డి, తదితర వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుపార్టీ నేత బలిజేపల్లిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, జూన్ 6 ప్రభాతవార్త :** కావలి పట్టణ పుల్లారెడ్డినగర్‌లో నివసిస్తున్న కమ్యూనిస్టుపార్టీ నేత బలిజేజల్లి వెంకటేశ్వర్లును వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. బలిజేపల్లి కాలు సంబంధిత శస్త్రచికిత్స చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకుని శుక్రవారం వైసిపి నేతలతో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, గుడ్లూరు మల్యాద్రి, పేరం వెంకటేశ్వర్లు, చినపుల్లయ్య, చెన్ను ప్రసాద్‌రెడ్డి, అయ్యవారు కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ జిఈఏ రాష్ట్ర కార్యదర్శిగా చక్రవర్తి



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 6, ప్రభాతవార్త :** నిన్న విజయవాడలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో అన్ని జిల్లాల ప్రతినిధులు హాజరై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏపీ జిఈఏ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కె ఆర్ సూర్యనారాయణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎమ్ రమేష్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా ఏర్పాటైన ఈ నూతన కార్యవర్గంలో రాష్ట్ర కార్యదర్శిగా నెల్లూరు జిల్లా నుండి ఎస్. చక్రవర్తి ఎన్నికైనారు. వీరు న్యాయశాఖలో పనిచేయుచున్నారు. నెల్లూరు జిల్లా కార్యవర్గం తరఫున అధ్యక్ష కార్యదర్సులు బి సుధాకరరెడ్డి పివిఎస్‌టి రాంప్రసాద్‌లు వీరి ఎన్నికపట్ల హర్షం వ్యక్తం చేశారు.

## నృసింహుని సేవలో కర్నూలు జిల్లా లోకాయుక్త న్యాయమూర్తి రజనీ



**పెంచలకోన(రాపూరు),జూన్6ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచల కోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారిని శుక్రవారం కర్నూలు జిల్లా లోకాయుక్తా న్యాయమూర్తి రజనీ వారి కుటుంబసభ్యులతో కలసి దర్శించు కున్నారు. కోనకు వచ్చిన న్యాయమూర్తికి ఆలయ అధికారులు ఆలయ మర్యాద లతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె శ్రీ పెనుశిల లక్ష్మీనరిసంహ స్వామి, శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఆస్థానమండపంలో వేదపండితులు, వేదమంత్రాలతో ఆమెకు,వారి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ఉప కమీషనర్ న్యాయమూర్తికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆందజేశారు. ఈ కార్యక్రమంలో రాపూరు ఎస్ఐ వెంకట రాజేష్ వారి సిబ్బంది వున్నారు.

## కజనాలో బదిలీలకు కౌన్సిలింగ్ జరగలేదు

**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 6, ప్రభాతవార్త :** జనరల్ ట్రాన్స్ఫర్ 2025కు సంబంధించి ఉమ్మడి జిల్లాలకు సంబందించిన, తిరుపతినుండి డిడిని ఉప ఖజానా అధికారులను (2) ఇద్దరిని ఒంగోలు జిల్లా, ఆశీస్టెంట్ ట్రజారి అధికారిని కామీటిగా వెసారు. 30 తేదిన అందరు కలిసి ఎలా బదిలీలలు జరపాలి అని చర్చించారు. ఉద్యోగులకు దగ్గర అప్షన్ తీసుకొన్నారు. డివిజినల్ ఉప ఖజానా కార్యాలయం ఇద్దరు ముగ్గురు 8 సంవత్సరాలు, పనిచేసున్నారు. జిల్లా ఖజానా కార్యాలయంలో 6సం నుండి, పనిచేసున్నారు, గర్నరమెంటు వారు 9 తేది వరకు బదిలీల గడువు పొడింగించిన్నారు. ఇంతవరకు కౌన్సిలింగ్ జరగక పోవడం గమనార్ధకం.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

**- ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**



**నెల్లూరు రూరల్, జూన్ 6, ప్రభాతవార్త :** త్యాగం,విధేయత,దేవునిపై నమ్మకానికి ప్రతీక బక్రీద్ పండుగ.. ఎంతో ప్రాముఖ్యత కలిగిన పవిత్రమైన ఈ పండుగపర్వదినాన ప్రజల త్యాగాలను అల్లా గుర్తించి వారి కోర్కెలు నెరవేర్చాలని కోరుతూ ముస్లిం సోదర, సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముస్లింలు ప్రతి ఒక్కరు బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్ననీ వైఎస్ఆర్సిపి సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ముస్లిం సోదరీ సోదరీమణులు ఈ బక్రీద్‌తో వాళ్ళ జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన కోరారు.

## ప్రతిభా అవార్డులలో సత్తా చాటిన మాధవా విద్యార్ధులు



**రాపూరు,జూన్6ప్రభాతవార్త :** పదవ తరగతి పలితాలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి ప్రభుత్వం ఇచ్చే ప్రతిభా అవార్డులలో రాపూరులోని మాధవా ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. శుక్రవారం విడుదల చేసిన ప్రతిభా అవార్డులలో మాధవా ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన వై. యాసత శ్రీ శ్రీ, పి.యాస్మిన్, ఐ.చరణ్‌లు ఎంపికైనారు. ఈ మేరకు ప్రతిభా అవార్డులకు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్ధులను పాఠశాల కరస్పాండెంట్ పెద్దిబోయిన శ్రీహరి,ప్రిన్స్‌పాల్ పెద్దిబోయిన ప్రసన్న కుమార్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## నవతరానికి గ్రంధాలయాలు




**బుచ్చి జూన్ 6 ప్రభాతవార్త :** సమాజంతో కలిసి మెలిసి ఆరోగ్యంగా అనందంగా జీవించడానికి అవసరమైన విలువలు, విజ్ఞానం, వికాసం,నైపుణ్యం, నవతరానికి అందించేవి గ్రంధాలయాలని బుచ్చిరెడ్డిపాళెం మండల విద్యాశాఖాధికారి -2 పాతపాటి వెంకటరత్నం అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం శాఖా గ్రంధాలయంలో శుక్రవారం వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అదిధిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్ధులలో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత,ఐకమత్యం, పుస్తక పఠనం, వ్యక్తిత్వ వికాసం, వంటి లక్షణాలు ప్రతి రోజు గ్రంధాలయానికి రావడం వల్లే వికసిస్తాయన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో చురుకుగా పాల్గొని పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు విద్యాసామాగ్రిని అందజేశారు. నూతనంగా బాద్యతలు స్వీకరించిన నరసింహారావును స్వాగతించారు. గ్రంధాలయంలో అత్యున్నత సేవలు అందించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసిన రిటైడ్ లైబ్రరియన్ భూపతి సత్యానారాయణ సేవలను ప్రశంసించారు. అలాగే సామాజిక వేత గండికోట సుధీర్‌కుమార్‌ని అభినందించారు. అనంతరం గ్రంధాలయ రత్న గండికోట సుధీర్‌కుమార్‌ని, పద్మశాలి కార్పోరేషన్ డైరక్టర్ తాళ్ళ నరసింహస్వామిని,రిటైడ్ లైబ్రరీయన్ భూపతి సత్యానారాయణ,యోగా మాష్టార్ పచ్చారి శ్రీనివాసులును శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

## నేడు బక్రీద్ పండుగ ప్రత్యేక ప్రార్ధన వేళలు



**కావలిరూరల్, జూన్ 6 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో బక్రీదు పండుగకు ప్రత్యేక ప్రార్ధన సమయాలు పెద్దలు ఈ విధంగా నిర్ణయించడం జరిగిందని కావలి వాయిస్ ఆఫ్ ముస్లిం మైనార్టీస్ సేవాసంస్థ అధ్యక్షులు మొగల్ సలీమ్ బేగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేడు బక్రీదు పండుగ ప్రత్యేక నమాజ్ వేళలు మహేంద్ర లేఅవుట్‌లోని అహ్లేహదీస్ జమాత్ ఉదయం గం.6:15 ని॥లకు, వైకుంఠపురం మదీన మసీదునందు ఉదయం 7 గంటలకు, కసాయివీధి అక్సా మసీదు నందు ఉదయం 7 గంటలకు, కచ్చేరిమిట్ట నూర్ మసీదు నందు ఉదయం 7 గంటలకు, రైల్వేరోడ్డులోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జామియా మసీదు నందు ఉదయం గం.7:30 ని॥లకు, తుఫాన్‌నగర్‌లోని ఈద్గా మైదానం నందు ఉదయం 8 గంటలకు, గోరింకపాలెంలోని ఉమర్ మసీదు నందు ఉదయం 8 గంటలకు, జండావీధిలోని సున్నత్ జమాత్ మసీదు నందు ఉదయం గం.9:15 ని॥లకు నమాజులు జరుగునని తెలియచేయడం జరిగింది. కావున తమతమ సమీప మసీదులకు, ప్రధాన ఈద్గాలకు వెళ్లి ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని అల్లా కృపకు పాత్రులు కావాల్సిందిగా విన్నవించుకోవడం జరిగిందని తెలియచేశారు.

## విజయాడెయిరీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ చేప్పే మాటలు నమ్మవద్దు

**-డెయిరీ మేనేజింగ్‌డైరెక్టర్ పిసి.కృష్ణమోహన్ వెల్లడి**



**నెల్లూరు,జున్6 ప్రభాతవార్త -విద్య :** నెల్లూరు జిల్లా పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సమితి (విజయాడెయిరీ)లో ఉద్యోగాలు ఇపిస్తామంటూ కొందరు ప్రయివేటు వ్యక్తులు, ప్రయివేట్ ఏజన్సీలు నిరుద్యోగులకు ఆశచూపి వారిని మోసగిస్తున్నారని, అటువంటి మోసపూరిత ప్రకటనలు, మాటలను ఎవ్వరు నమ్మవద్దని డెయిరీ ఎండీ పి.సి కృష్ణమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ఇటీవల కొందరు వ్యక్తులు తమ డెయిరీలో ఉద్యోగాలు ఇపిస్తామని , ముందుగా కొంత నగదు చెల్లించి వారి వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెపుతునట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. సహకార సంస్ద అయిన తమ డెయిరీలో ఉద్యోగాలభర్తీ చేయ్యాలంటే ఎటువంటి ప్రయివేట్ ఏజన్సీలకు అధికరాం లేదన్నారు. ఇటువంటి మోసపూరిత ప్రకటనలు నమ్మి మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ముస్లిం సోదరులందరికి బక్రీదు శుభాకాంక్షలు



కోవూరు, జూన్ 6, ప్రభాతవార్త త్యాగాలకు ప్రతీక అయిన ఈద్ అల్ అదా (బక్రీదు) పండుగను కోవూరు నియోజకవర్గ ముస్లిం సోదరులందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆకాంక్షించారు. కోవూరు ప్రజలపై, కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆమె అన్నారు.

## అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికి ఎల్లప్పుడూ ఉండాలి

**- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ**



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త-వైద్యం** బక్రీదు పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం, ఈ రెండు బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలని పేర్కొన్నాడు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగ జరుపుకుంటారని, త్యాగనిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగ ద్వేషాలకు అతీతంగా ముస్లింలందరూ భక్తిశ్రద్ధలతో చేసుకునే బక్రీద్ అని, అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికి ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి నారాయణ ఆకాంక్షించారు.

## ఏపి మెడికల్ కౌన్సిల్ చైర్మన్‌గా ఎన్నికైన డా. దగ్గుమాటి శ్రీహరిరావును కలిసిన వైద్యులు



**ముత్తుకూరు, జూన్ 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్‌గా రేడియాలజిస్ట్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు ఎంబిబిఎస్, డిఎంఆర్‌డి ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా, వెంకటగిరి నియోజకవర్గం గ్రామీణ వైద్యులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆత్మీయంగా సత్కరించి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గోపాల్, రత్నం, చరణ్, బాలసుబ్రహ్మణ్యం, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదం అని సైరన్ తో సిబ్బందిని అప్రమత్తం చేసిన రైల్వే అధికారులు



**బిట్రగుంట జూన్ 6 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వేడివిజన్ పరిధిలోని తలమంచి రైల్వే స్టేషన్ మూడో లైన్ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం సుమారు ఒకటిన్నర ప్రాంతంలో రైల్వే గూడ్స్ పట్టాల తప్పిందని బిట్రగుంటలో సైరన్ మోగించారు. సాధారణంగా డివిజన్ పరిధిలో ప్రమాదాల సంభవించినప్పుడు రైల్వే సిబ్బందిని అప్రమత్తం చేసి విధులకు అత్యవసరంగా హాజరయ్యేందుకు సైరన్ మోగిస్తారు. అదేవిదంగా తలమంచి రైల్వే స్టేషన్‌లో ప్రమాదం సంబవించిందని మోగడంతో హడావుడిగా రైల్వే అధికారులు ప్రత్యేక లూకాస్ తో మెడికల్, ఇంజనీరింగ్ సిబ్బంది సంఘటన స్థలంకు చేరుకోగా ఇది కేవలం మాక్ డ్రిల్ అని తెలియడం తో ఊపిరి పీల్చుకొన్నారు. ఈ కార్యక్రమం లో డివిజనల్ సేఫ్టీ అధికారులు కూడా పాల్గొన్నారు. ప్రమాదం జరిగినదని పేర్కొంటున్న ప్రదేశానికి వెళ్లేంతవరకు ఈ విషయాన్ని చాలా గోప్యంగా ఉంచడం గమనార్హం.

## షైనింగ్ స్టార్స్ అవార్డ్సుకు శాంతినికేతన్ విద్యార్థులు ఎంపిక



**అనంతసాగరం, జూన్6, ప్రభాతవార్త:** పదవ తరగతి పబ్లిక్ పరిక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డ్సను ప్రకటించిన విషయం తెలిసిందే. మండల కేంద్రమైన అనంతసాగరంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూలుకు చెందిన 5మంది విద్యార్థులు బట్రెడ్డి లహరి, సి.హెచ్.అనన్య, పి.పూజిత, కె.మహిత, ఎస్.జీవిత లు షైనింగ్ స్టార్స్ అవార్డ్సుకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గోలి ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాటాల్డఉతూ ఈనెల 9న జరిగే బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులు అవార్డులను అందుకుంటారని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ పాపిశెట్టి నర్శింహులు, ఎస్.కె.కరీం, ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి, ఉపాధ్యాయులు అభినందించారు.

## సంతపేట పరిధిలో కార్డన్ సర్చ్ ఆపరేషన్



**నెల్లూరు క్రైమ్, జూన్ 6, ప్రభాతవార్త:** సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి, జిల్లాలో అసాంఘీక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా, సంతపేట పరిధిలోని బుజ్జమ్మ రేవు ప్రాంతంలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ శుక్రవారం నిర్వహించా రు. జిల్లా యస్.పి. జి కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు, టౌన్ డిఎస్పి పి.సింధు ప్రియ ఆద్వ ర్యంలో సంతపేట సీఐ దశరథరామ రావు ఎస్ఐ, సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిపి సుమారు 50 మందితో 500 ఇళ్ళకు పైగా తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 31 బైకులు స్వాధీనం, ఇద్దరు రౌడీ షీటర్స్ ఇళ్ళు తనిఖీ, ఐదుగురు ఆకతాయిలు గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించారు. నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు. పజిల్లాలో అసాంఘీకకార్యకలాపాల నిర్మూలనకు కఠిన ఆదేశాలు ఉన్నాయని, అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు నమోదు చేస్తామని హెచ్చరించారు. పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, వెండి, బంగారు వంటి చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడం ప్రధాన ఉద్దేశం గా ఈ కార్టన్ సెర్చ్ నిర్వహించారు. బుజ్జమ్మ రేవులోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా శోధించారు. చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు కానీ డయల్ 112కు కానీ తెలియజేయాలని కోరారు.

## షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డుకు ఎంపికైన కార్తికేయ



**వింజమూరు, జూన్ 6, ప్రభాతవార్త :** వింజమూరులోని శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాల విద్యార్థి సీహెచ్ కార్తికేయ ప్రతిభ అవార్డుకు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం పోలు అంకిరెడ్డి తెలిపారు. శుక్రవారం విడుదలైన ఫలితాలలో కార్తికేయ ఎంపిక కావడం సంతోషదాయకమని తెలిపారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలలో కూడా 600 మార్కులకు 586 మార్కులు సాధించి తమ సత్తాను చాటాడు. అదే విధంగా ప్రస్తుతం ప్రతిఅ పరీక్షలో కూడా అవార్డును పొందడం గర్వకారణమని తెలిపారు. ఈ విద్యార్థి భవిష్యత్తులో కూడా ఉత్తమ అవార్డులను పొంది గొప్ప స్థాయిని పొందాలని అభినందించారు. అవార్డు పొందుతున్న విద్యార్థిని కరస్పాండెంట్ అంకిరెడ్డి, ఆర్‌వి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## శంకర్ నేత్రాలయ ఉచిత కంటి శిబిరం ప్రారంభం




**వింజమూరు, జూన్ 6, ప్రభాత వార్త :** వింజమూరుకు చెందిన ఎన్ఆర్ఐ శేగు సతీష్, శేగు సుబ్బారావు, నిర్మల కుటుంబ సభ్యుల దాతృత్వంతో వింజమూ రులో శుక్రవారం స్థానిక వైఆర్ జూనియర్ కళాశాలలో ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ చెన్నైలోని శంకర నేత్రాలయ వారి ఉచిత కంటి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సమావేశానికి ఏబీఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షుడు, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతంలో ప్రపంచ ప్రఖ్యాత శంకర నేత్రాలయ ఈ రకమైన ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించడం వృద్దులకు, పేద ప్రజలకు గొప్ప సహాయం అని అన్నారు. మొబైల్ ఆపరేషన్ థియేటర్లలో కంటిదృష్టిని తనిఖీ చేయడం, అక్కడికక్కడే శస్త్ర చికిత్సలు చేయడం భారతదేశంలోని ఆధునిక వైద్య సాంకేతికతకు నిదర్శనం అని పేర్కొన్నారు. శేగు సుబ్బారావు, వైద్య శిబిరం దాత మాట్లాడుతూ జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసి అన్న విధంగా పుట్టిన ఊరికి కొన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి వారి కుటుంబానికి ఒక గొప్ప అవకాశం అని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. వైద్య శిబిరం ప్రధాన నిర్వాహకుడు యల్లాల రఘురామిరెడ్డి మాట్లాడుతూ కంటి శిబిరం జూన్ 6 నుండి జూన్ 14వరకు కొనసాగుతుందని, ప్రజల ఆదరణ అవసరం ఎక్కువ ఉంటే మరిన్ని రోజులు ఈ కంటి శివరాన్ని కొనసాగిస్తామని, వింజమూరులో జరిగే ఈ ఉచిత వైద్య కంటి శిబిరాన్ని 1000 మందికి పైగా పేదలు ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు. శంకర్ నేత్రాలయ ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ రంజిత్ మాట్లాడుతూ అధునాతన కంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగిఉన్న మొబైల్ వాహనాల ఆపరేషన్ థియేటర్ల ద్వారా అవసరమైన వారికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు అక్కడికక్కడే చేయబతాయని చెప్పారు. గ్రామంలోని పెద్దలు, ప్రజా ప్రతినిధులు వనిపెంట సుబ్బారెడ్డి, గణపం బాలకృష్ణారెడ్డి, గురిజాల వెంకట రమణయ్య, డాక్టర్ మసిలామణి, నల్లగొండ్ల సుజాత, గొంగటి రఘునాథరెడ్డి, వైఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మనాభం తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఏపీయుఎస్)కు చెందిన ఉపాధ్యాయులు వెంగయ్య, శ్రీనివాసులు, తిరుపాలు, కొండారెడ్డి, చలమయ్య, సుబ్బారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, భోజనపు గోపి నిర్వాహక బృందంగా పని చేశారు.

## బాధ్యతలు స్వీకరించిన డిసిసిబి చైర్మన్ మెట్టుకూరు



**నెల్లూరు క్రైమ్, జూన్ 6, ప్రభాతవార్త :** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్‌గా మెట్టుకూరు ధనుంజయ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నిరాడంబరంగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు, బ్యాంకు ఉద్యోగులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మెట్టుకూరు మాట్లాడుతూ గతంలో మాదిరి సహకార బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, సహకరించిన జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎంపీలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలీసు విచారణలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జూన్ 6, ప్రభాతవార్త :** అక్రమ మైనింగ్ కేసులో అరెస్ట్ అయిన మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి వెంకటగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పు నిచ్చింది. 14 రోజుల అనంతరం నెల్లూరు జిల్లా జైలు నుండి నెల్లూరు జిల్లా ఐదవ అదనపు కోర్టులో గురువారం విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ తరపు న్యాయవాదులు విచారణ నిమిత్తం మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీస్ కస్టడీకి అప్పగించాలని తెలిపారు. కోర్టు ఉత్తర్వులు మేరకు ఈరోజు ఉదయం నెల్లూరు సెంట్రల్ జైలు నుండి ముత్తుకూరు కృష్ణపట్నం పోర్టు పోలీస్ స్టేషన్‌కు మధ్యాహ్నం 2 గంటలకు భారీ బందోబస్తు నడుమ కాకాణి గోవర్ధన్ రెడ్డిని తీసుకువెళ్లారు. అక్రమ క్వర్జ్ తవ్వకాల్లో ఏ 4గా నిందితుడిగా మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని మూడు రోజుల పోలీస్ కస్టడీకి ఇవ్వడంతో నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పోర్టు పోలీస్ స్టేషన్లో మొదటి రోజు విచారణ కొనసాగిస్తున్నారు. అత్యంత గోప్యంగా పోలీస్ బందోబస్తుతో నడుమ న్యాయవాదుల సమక్షంలో విచారణ కొనసాగుతుంది. సుమారు 7 గంటలకు కొనసాగిన విచారణలో అనేక ప్రశ్నలతో సంధించినట్టు సమాచారం. ఈ విచారణలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏమి వివరాలు తెలిపారు అన్నది తెలియాల్సి ఉంది.

## కొమరా రత్తయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి




**కావలిరూరల్, జూన్06 ప్రభాతవార్త :** ఫైనాన్స్‌కంపెనీ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న కల్లుగీత కార్మికుడు కొమరా రత్తయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ గౌడ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తిగౌడ్ తెలియచేశారు. ఆత్మహత్య చేసుకున్న గీతకార్మికుడు కొమరా రత్తయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని శుక్రవారం కావలి డీఎస్పీ శ్రీధర్‌కు వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరంకి గురుమూర్తి గౌడ్ మాట్లాడారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కలిగిరి మండలం బట్టువారిపాలెం గ్రామానికి చెందిన కొమరా రత్తయ్య(35) గౌడ్‌కులానికి చెందిన వ్యక్తి అని వృత్తిరిత్యా కల్లుగీతకార్మికుడని జూన్ 2వ తేదీన ఫైనాన్స్ కంపెనీ వేధింపులు భరించలేక నిత్యం ఫోన్‌ల ద్వారా మానసిక వేధింపులకు గురిచేయడం వలన ఆర్థిక ఇబ్బందుల వలన బలవన్మరణానికి పాల్పడడం జరిగిందని తెలియచేశారు. ఆ కుటుంబానికి ఫైనాన్స్ కంపెనీద్వారా న్యాయం చేయాలని తెలియచేశారు. కొమరా రత్తయ్య భార్యకు ఫైనాన్స్ కంపెనీవారు లోను చెల్లించాలని వేధించడం నిలుపుదల చేయాలని తెలియచేశారు. ఆ కుటుంబం తీసుకున్న లోనును రద్దుచేయాలని కొమరా రత్తయ్య కుమార్తె కొమరా చందనకు, కొమరా రత్తయ్య కుమారుడు కొమరా హర్షకు ఇద్దరికి చెరొక 20లక్షల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించాలని తెలియచేశారు. ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుని న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడసంఘం నేతల మోర్ల సురేష్‌గౌడ్ (యంయస్‌గౌడ్), ఉప్పాల శ్రీనివాసులుగౌడ్, ఉప్పాల వెంకట్రావుగౌడ్, కోసూరి వెంకటేశ్వర్లుగౌడ్, జంపాని వంశీగౌడ్, రవిగౌడ్, తుళ్లూరు శ్రీనివాసులుగౌడ్, ఉప్పాల దినేష్‌గౌడ్, పంది పెంచలయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులు తమకు కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు మండలంలోని పడుగుపాడు , కోవూరులోని సచివాలయాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన సర్వేల విషయంలో సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యం చూపడం మంచి పద్ధతి కాదన్నారు. అదేవిధంగా ఈకేవైసీ సర్వే, యోగాంధ్ర రిజిస్ట్రేషన్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయాల వారీగా పనితీరుపై సమీక్షించారు.

## టీబీ వ్యాధిపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలి



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రస్తుతం ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలని టీబీ, క్షయ , ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, వేగూరు గ్రామంలో ఉన్న హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి టీబీ ముక్తి భారత్ అభియాన్ వంద రోజుల ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ ఆకస్మిక పరిశీలన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు సంబంధించి స్క్రీనింగ్ చేసి టీబీ లక్షణాలు సోకి ఉన్నట్లయితే వారికి గళ్ల పరీక్షలు, చాతి ఎక్స్‌రేలు తీసి వారికి టీబీ సోకి ఉంటే సరైన చికిత్స అందించాలన్నారు. ముఖ్యంగా




సచివాలయం, సబ్ సెంటర్ వారీగా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఎక్స్ ఎల్ షీట్‌లో ఎస్ అని ఇచ్చిన వారికి డోర్ టు డోర్ స్క్రీనింగ్ చేసి ఆశా ద్వారా గళ్ల పరీక్షకు ఆర్టిఫిసియార్ పంపాలన్నారు. ఈ టీబీ లక్షణాలు లేని వారిని ఎక్స్‌రేకు పంపాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎఫ్‌డీపీ ప్రోగ్రామ్‌లో కూఆ స్క్రీనింగ్ చేసి గళ్ల పరీక్షకు పంపాలన్నారు. ప్రధానంగా గత ఐదు సంవత్సరాల్లో టీబీ మందులు వాడిన వారు , బీఎం 1..18 కన్నా తక్కువ ఉన్నవారు షుగర్ వ్యాధి గ్రస్తులు, మద్యపానం , దూమపానం అలవాటు ఉన్నవారు, 60 సంవత్సరాల పైబడిన వారిని గుర్తించి ఈ స్క్రీనింగ్ టెస్టులు చేయించాలన్నారు. అంతుకుముందు ఆయన ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం టీబీ పరీక్షలు ఎలా జరుగుతున్నాయి.. అనే విషయాలను అడిగి ల్యాబ్ టెక్నీషియన్‌కు పలు సూచనలు చేశారు. క్షయ నిర్ధారణ అయిన తర్వాత చికిత్స అనేది పూర్తిగా ఉచితమని, ఈ విషయంలో రోగులకు అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్, డాక్టర్ ఇర్ఫాన్, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ శ్రావణ్‌కుమార్, ఉన్నారు.

## ప్రాథమిక దశ నుంచి గ్రంథ పఠనం ఉపయోగకరం



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి గ్రంథ పఠనం చేయడం వలన వారికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, మండల విద్యాశాఖ అధికారి -2 వై. చెంచులక్ష్మమ్మ తెలిపారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో శుక్రవారం వేసవి శిక్షణ శిబిరాలు ముగిశాయి. ఈ సందర్భంగా ఆటల పోటీలు, క్విజ్‌లలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథ పఠనం చేయడం అనేది ఒక కార్యక్రమంగా పెట్టుకోవాలన్నారు. గ్రంథాలయంలో మహనీయులు, చరిత్రకారులకు సంబంధించిన అనేక పుస్తకాలు ఉన్నాయని, వాటిని పూర్తిగా చదివి వారి చరిత్రలను ఆకళింపు చేసుకోవాలన్నారు. రిటైర్డ్ ఎంపీడీవో జయరామయ్య మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణా శిబిరం సద్వినియోగం చేసుకున్న విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయానికి వచ్చి వారికి నచ్చిన పుస్తకాలు చదువుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు రంగారెడ్డి, శ్రీనివాసులురెడ్డిలు పలు సూచనలు చేశారు.

## శారీరక వ్యాయామంపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** కిశోర బాలికలు శారీరక వ్యాయామంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఇనమడుగు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం కిశోర బాలికలకు వ్యాయామం , క్రీడలు, ఆటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి క్రీడలు దేహదారుడ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి విద్యార్థినులు ఆటల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా పీహెచ్ఎన్ కృష్ణమ్మ కౌమార దశలో ఉన్న బాలికలకు పలు సూచనలు చేశారు. మహిళా సంరక్షణ కార్యదర్శి రాజకుమారి, లలిత, అంగన్‌వాడీ కార్యకర్తలు , ఆయాలు ఉన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ బోర్డు




**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రభుత్వం మారి సంవత్సరం కాలం కావస్తున్నా నేటికీ కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం మారి సంవత్సరం అయినా ఇంకా ఈ బోర్డులు అక్కడే ఉండడం పట్ల రోగులు ఈ విషయమై చర్చించుకోవడం జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి ఈ పాత బోర్డులను తొలగించేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

## అన్న క్యాంటీన్‌లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని కోవూరు మండల టీడీపీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు స్థానిక తాలూకా కార్యాలయ ప్రాంగణంలో జరుగుతున్న అన్న క్యాంటీన్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరుకు పనిచేసే ఎమ్మెల్యే దొరకడం ప్రజల అదృష్టమన్నారు. గత ఏడేళ్లుగా ఆగిపోయిన ఉన్న ఈ అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఆ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించారన్నారు. చేపట్టే నిర్మాణ పనులు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాలరవి, ఎం. సుధాకర్‌లు ఉన్నారు.

## కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్‌కు శుభాకాంక్షలు



**వింజమూరు, జూన్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్‌గా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన మెట్టుకూరు ధనుంజయ్‌రెడ్డికు వింజమూరు సెంట్రల్ బ్యాంకు చీఫ్ మేనేజర్ ఏ.రామనారాయణ సొసైటీ సీఈఓ మేకల రమణయ్య, గరిమనపెంట సీఈఓ పి. వెంకటేశ్వర్లు, సెంట్రల్ బ్యాంకు డైరక్టర్ యారవ కృష్ణయ్య, సొసైటీ సిబ్బంది ముక్కా మల శ్రీనివాసరెడ్డిలు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీరు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు.

## మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసిన కొట్టే



**వింజమూరు, జూన్ 6, ప్రభాతవార్త :** రాష్ట్ర సినిమాటోగ్రఫీ, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌ను ఉదయగిరి జనసేన సమన్వయకర్త కొట్టే వెంకటేశ్వర్లు ఇతర నియోజకవర్గ జనసేన నేతలతో కావలిలో మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొట్టే వెంకటేశ్వర్లు మంత్రిని ఉదయగిరి నియోజకవర్గంలో పర్యటించి ఉదయగిరిలో ఉన్న ఉదయగిరి కోట అలాగే పలు పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచైతన్య, కమతం శ్రీను, వరికుంటపాడు కన్వీనర్ రసూల్ పటాన్, తోట మురళి, రఘు, మాధవరావు, పలువురు నాయకులు ఉన్నారు.

## డాక్టర్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన మాలేపాటి



**కావలిరూరల్, జూన్ 6 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రో ఇండ స్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు తొలిసారిగా కావలి పట్టణానికి విచ్చే సి పట్టణంలోని డాక్టర్ ప్రభాకర్‌నా యుడు ప్రజావైద్యశాలకు ప్రజావైద్యు లు మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడును మర్యా దపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసు కోవడం జరిగింది. అనంతరం డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు మాలేపాటి సుబ్బానాయుడును దుశ్శాలు వలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వీరు పలు విషయాలను చర్చించుకోవడం జరిగింది. జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త-వైద్యం** నాలుగు దశాబ్దాల క్రితం కలసి చదువుకున్న విద్యార్థులంతా ఒక్క చోట కలుసుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి తమ ఎదుగుదలకు దోహదం చేసిన గురువులను సన్మానించుకున్నారు. ఇందుకు నెల్లూరులోని ఓ ప్రైవేటు హోటల్ వేదికైంది. వివరాల్లోకి వెళ్తే.. మర్రిపాడు మండలం కంపనసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 లో పదో తరగతి చదివిన విద్యార్థులు నాలుగు దశాబ్దాల అనంతరం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. సుమారు 30 మంది పూర్వ విద్యార్థులు ప్రస్తుతం కలుసుకోవడంతో వారు ఆనం దంతో మునిగిపోయారు. చిన్ననాటి అనుభూతుల, జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉదయం నుంచి సా యంత్రం వరకు ఉత్సాహంగా సాగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 సంవత్సరాల తరువాత ఆత్మీ సమ్మేళనం ద్వారా ఆనాటి మిత్రులను కలుసుకోవడం ఆనందంగా ఉందని, తమకు విద్య నేర్పిన నలు గురు గురువులను సన్మానించుకోవడం మరింత సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ఉద్యోగ, వ్యాపారరీత్య ఎక్కడెక్కడో స్థిరపడి వాళ్లమంతా ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిం దని పేర్కొన్నారు. తమను ఇంత వారిని చేసిన పాఠశాల అభివృద్ధి కోసం తమవంతుగా ఏ సహాయమైనా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, పాఠశాల అభివృద్ధి కోసం ఓ కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు ప్రకటించారు. నాలుగు దశాబ్దాల అనంతరం ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసిన మా తోటి మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని, అలాగే మనమందరం మన పాఠశాల కోసం కమిటీగా ఏర్పడి అభివృద్ధికి బాటలు వేసేందుకు నిలవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

## ముందుగా గుర్తిస్తే బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి నుండి బయటపడవచ్చు : మెడికవర్ వైద్యుల వెల్లడి



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త-వైద్యం** బ్రెయిన్ ట్యూమర్ అవగాహన కలిగి, దాన్ని ముందుగానే గుర్తిస్తే ఆ వ్యాధి నుండి సురక్షితంగా బయటపడవ చ్చునని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ న్యూరాజిస్టు డాక్టర్ దినేష్ గంగపట్నం, న్యూరో సర్జన్ డాక్టర్ జే.దీరజ్ సూచించారు. 8వ తేదీ ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారు బ్రెయిన్ ట్యూమర్‌పై ప్రజలకు అవగాహన, వ్యాధి లక్షణాలు, చికిత్స విధానాలపై అవగాహన కల్పిం చేందుకు ప్రత్యేకంగా మాట్లాడారు. నిత్యం మనం తలనొప్పిని పని ఒత్తిడిగా మతి మరుపును వయసు ప్రభావంగా, కళ్లు తిరగడాన్ని అలసటగా అనుకుంటూ తెలిగ్గా తీసుకుంటుంటామని అయితే ఒక్కోసారి ఈ సాధారణ లక్షణాలే మెదడులోని తీవ్రమైన సమస్యకు సంకేతాలు కావచ్చునని డాక్టర్ దినేష్ గంగపట్నం, డాక్టర్ ధీరజ్ హెచ్చరించారు. ప్రతిఏడాది జూన్ 8న ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవాన్ని జరు పుకుంటామని దీని ముఖ్య ఉద్దేశం ఈ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించడమేనని స్పష్టం చేశారు. బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స అందిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. బ్రెయిన్‌లో ట్యూమర్లు చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఎవరికైనా వచ్చే అవ కాశంఉందని పేర్కొన్నారు. సాధారణ ఆరోగ్య సమస్యగా కనిపించి తర్వాత క్లిష్టమైన దానిగా ఈ వ్యాధి మా రుతుందని చెప్పారు. ఉదయం సమయంలో తరచుగా వచ్చే తీవ్రమైన తలనొప్పులు, వ్యక్తిత్వంలో అకస్మా త్తుగా మార్పులు, చూపు మసకబారడం, మాట తడబడటం, మతి మరుపు లేదా గతంలో ఎప్పుడూ లేని విధంగా ఫిట్స్ వంటి లక్షణాలు గమనిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని బ్రెయిన్ ట్యూమ ర్ లక్షణాలను తెలియజేశారు. ఎంఆర్ఐ వంటి స్కానింగ్, ఇతర పరీక్షల ద్వారా బ్రెయిన్ ట్యూమర్‌ను గుర్తిం చవచ్చునని చెప్పారు. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ బ్రెయిన్ ట్యూమర్ వ్యాధుల చికిత్స పై ప్రత్యేక విభాగం ఉందని డాక్టర్ దినేష్ గంగపట్నం, డాక్టర్ ధీరజ్ వెల్లడించారు. మెడికవర్ హాస్పిటల్‌లో మా వైద్యులు బ్రెయిన్ ట్యూమర్‌ను కేవలం ఒక వ్యాధిగా కాకుండా రోగికి కొత్త జీవితాన్ని అందించే అవకాశంగా చూస్తారని స్పష్టం చేశారు. నిపుణులైన వైద్యులు అధునాతన ఎంఆర్ఐ స్కానింగ్‌తో పాటు అత్యాధునిక ఇతర పద్ధతుల ద్వారా పరీక్షలు నిర్వహించి రోగికి సురక్షితమైన చికిత్సను అందించి వేగవంతంగా కోలుకుని చికిత్సను అందిస్తున్నామన్నారు. రోగి చికిత్సలో భాగమైన అన్ని వైద్య విభాగాల సంరక్షణ పూర్తిగా ఉంటుందన్నారు. దానితో పాటు రోగి మానసిక స్థితిని బట్టి కూడా మా వైద్య బృందం భరోసాగా ఉంటుందని చెప్పారు. సాధారణంగా కనిపించే పై లక్షణాలను విస్మరించవద్దని, ఒక చిన్న స్కానింగ్ మీ ఆరోగ్యాన్ని భవిష్యత్తును మార్చగలదని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ న్యూరాలజిస్టు డాక్టర్ దినేష్ గంగపట్నం, న్యూరో సర్జన్ డాక్టర్ జే.ధీరజ్ సూచించారు.

## మాజీ మంత్రిని పరామర్శించిన ఆనం దంపతులు



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని శుక్రవారం ఆ యన నివాసంలో జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు రూరల్ ని యోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శించారు. ఇటీవల ప్రసన్నకుమార్‌రెడ్డి చేతికి శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఆనం దంపతులు ప్రసన్నకుమార్‌రెడ్డితో పలు విషయాలపై సమీక్షించారు. వైసీపీ విభజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, సీనియర్ వైసీపీ నేత శంకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తే జరిమానాలు విధించండి -కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 6 ప్రభాతవార్త:** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో బహిరంగ ప్రదేశాల లో వ్యర్థాలను , చెత్తను వేస్తే వారికి జరిమానాలు విధించి వసూళ్ల చేయాలని కమిషనర్ వై.ఓ.నందన్ సంబంధించిన అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భా గంగా స్థానిక 36వ డివిజన్ ఫతేఖాన్ పేట పరిసర ప్రాం తాలలో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్తను వాహనాలలో మాత్రమే చెత్తను వేయాలని డివిజన్ పరిధిలో డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులు క్రమం తప్పకుండా జరిగేలా పర్యవేక్షించాలని శానిటేషన్ విభాగం వారిని ఆదేశించారు. డివిజన్ పరిధిలో అవసరమైన చోట్ల నూతన డ్రైను కాలువల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. విద్యుత్ దీపాలు క్రమం తప్పకుండా నిర్దేశించిన సమయానికి పనిచేసేలా పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు

## సోమిశెట్టి కుటుంబానికి 5లక్షలు చెక్కు అందచేసిన బిజెపి నేతలు



**కావలి, జూన్ 6 ప్రభాతవార్త** కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో మృతిచెందిన కావలివాసి సోమిశెట్టి మధుసూధన్‌రావు కు టుంబానికి శుక్రవారం బిజెపి నేతలు 5 ల క్షల రూపాయలు చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి చేతులమీదుగా 5 లక్షల రూ పాయల చెక్కును మధుసూధన్ కుటుంబానికి అందచేసి మాట్లాడారు. గత నెల 9వ తేదీన కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మధుసూధన్‌రావు కుటుంబాన్ని పరమార్శించడం జరిగిందన్నారు. మధుసూధన్‌రావు పిల్లల చదువులకు 5 లక్షల రూపాయలు ఆ నాడు మంత్రి ప్రకటించడం జరిగిందన్నారు. మంత్రి ఇచ్చిన హామీ మేరకు 5 లక్షల రూపాయల చెక్కును ఈ రోజు అందచేయడం జరిగిందన్నారు. వారి కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. పిల్లల చదువుల గురించి వివరాలు సేక రించామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, బిజెపి సీనియర్‌నేత రాష్ట్ర సహకోశాధికారి కందుకూరి వెంకటసత్యనారాయణ, కావలి నియోజకవర్గ కన్వీనర్ సివిసి సత్యం, పట్టణ అధ్యక్షుడు మందా కిరణ్‌కుమార్, టెలికాం అడ్వైజరి కమిటి సభ్యుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, అంచిపాక కమల, పరుసు వెంకటేశ్వర్లు, పాతపాటి వెంకటరమణారెడ్డి, సన్నిగంటి శీనయ్య, కోడూరు మురళికృష్ణ, సుందరశెట్టి సుజి, కూరాకుల సవీంద్ర, మట్టా మల్లికార్జునరావు, వాయిగండ్ల వెంకటసుధీర్, ముంగుమూరు వెంకటరెడ్డి, మేదరమెట్ల మణిదీప్, దేవాండ్ల రాకేష్, టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రాముడే ఆత్మారాముడు వైభవంగా ఆత్మారామస్వామి వారి బ్రహ్మోత్సవాలు



**సంగం జూన్ 6 ప్రభాతవార్త** సంగం మండలం లోని అన్నారెడ్డిపాళెం గ్రామంలో ఆత్మారామస్వామి వారిని దర్శించుకుంటే సాక్షాత్తు భద్రాద్రి రాముడ్ని దర్శించుకున్న అనుభూతి కలుగుతుందని భక్తుల అపార మ్మకం.భద్రాచలంలో లాగా ఆత్మారామ స్వా మి వారి సీతమ్మ తల్లిని తొడపైన కూర్చుండ బెట్టు కున్న మూల విరాట్ ఈ గ్రామంలో ఉంది .సాధ రణంగా కోదండరాము డు,సీతారాము లు,అయో ధ్యరాముడు ,అన్నపేర్లు విం టుంటాం. కాని అన్నారెడ్డిపాళెం గ్రామంలో మాత్రమే ఆత్మారామస్వామి అన్న పేరుతో ఆలయం ఉంది.ఇక్క దస్వామి వారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని ప్రజల అపార నమ్మకం. బ్రహ్మోత్సవాల సమ యంలో ధ్వజారోహణం రోజ కొడిముద్ద తింటే సంతానం కలుగుతుం దని,అనారోగ్యాలు పోతాయని భక్తుల నమ్మకం.ఏటా జూన్ నెలలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహి స్తారు.అలాగే ఈ సంవత్సరం కూడా 5 వతేది నుండి బ్రహోత్సవాలు ప్రారంభమై 15 వతేది వరకు జరు గుతాయి.ఇక్కడ ఉత్సవాలు వైఖానస ఆగమశాస్త్ర రిత్యా నిర్వహిస్తుంటారు.5న అంకురార్పణ,6న శేషవా హనోత్సవం, 7న హంసవాహనోత్సవం, 8వ వ్యాలి వాహనోత్సవం, 9న హనుమంతసేవ,10 గరుడసేవ, 11 న కళ్యాణం,12న రథోత్సవం, చంద్రప్రభ వాహనం,13న పొన్నమాను వాహన సేవ,14 గుర్రపు వాహనం 15 ఏకాంతసేవతో బ్రహ్మో త్సవాలు ముగుస్తాయి. పూజా కార్యక్రమాలను అలయఅర్చకులు వేద గిరిసత్యనారాయణ చార్యులు నిర్వహిస్తారు.కార్యక్రమాలు దేవదాయశాఖ ఇఒ వరప్రసాద్ పర్యవేక్షిస్తారు.

## సంగం సర్కిల్ కార్యాలయంలో మొక్కలు నాటిన సిఐ వేమారెడ్డి,ఎస్ఐ రాజేష్



**సంగం జూన్ 6 ప్రభాతవార్త** సంగం సర్కిల్ కార్యాలయంలో సిఐ వేమారెడ్డి,ఎస్ఐ రాజేష్ మొ క్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో మొక్కలు నాటడం చాలా అవసరమని అన్నారు.ప్రస్తుతం మన నాటే ప్రతి మొక్క రానున్న రోజులలో పర్యావరణాన్ని కాప డుతుందని వారు పేర్కున్నారు.ఒక్కొక్క మొక్క ఒక్కో ఆక్సిజన్ సిలిండర్ వటింద ని వారు పేర్కు న్నారు.మొక్కలు నాటడమే కాకుండావాటిని సం రక్షించాలనివారుకోరారు.సిబ్బంది ఉన్నారు.

## త్యాగాల పండుగ బక్రీద్



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 5, ప్రభాతవార్త** బక్రీద్, లేదా ఈద్ అల్‌అధా, ముస్లింలకు ఒక ప్రధాన పండుగ. దీనిని త్యాగాల పండుగ అని కూడా అం టారు. ఇది ఇస్లాం క్యాలెండర్ ప్రకారం జిల్‌హిజ్జా నెలలో పదో రోజున జరుపుకుంటారు. బక్రీద్ పండు గ ఇబ్రహీం ప్రవక్త తన కుమారుడు ఇస్మాయిల్‌ను త్యాగం చేయడానికి సిద్ధపడిన కథను స్మరించు కుంటుంది. ఈ పండుగలో, ము స్లింలు ఖుర్బానీ (జంతువును బలి ఇవ్వడం) చేస్తారు. దాతృత్వంతో పేదలకు మరియు బంధువులకు సహాయం చేస్తారు.

**బక్రీద్ పండుగ యొక్క ప్రాముఖ్యత**

**త్యాగం** :ఇబ్రహీం ప్రవక్త తన కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధపడటం ద్వారా, దేవుడికి విధేయత, త్యాగం యొక్క ప్రాముఖ్యతను ఇది తెలియజేస్తుంది.

**దాతృత్వం** :ఖుర్బానీ ద్వారా, ముస్లింలు దాతృత్వానికి ప్రాముఖ్యతనిస్తూ, పేదలకు అవసరమైన వారికి సహాయం చేస్తారు. సంబంధాలను బలోపేతం చేయటం ఈ పండుగ సందర్భంగా ముస్లింలు ఒకరినొకరు కలుసుకుని, తమ సంబంధాలను బలోపేతం చేస్తారు.

**హజ్ యాత్ర** :ఈ పండుగ సమయంలో ముస్లింలు హజ్ యాత్రకు వెళ్లడానికి కూడా ఇది ఒక మంచి సమయం. బక్రీద్ పండుగను జరుపుకుంటారు.

**ప్రార్థనలు:** బక్రీద్ పండుగ రోజున ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఖుర్బానీ ముస్లింలు జంతువులను బలి ఇవ్వడం ద్వారా, ఖుర్బానీ చేస్తారు. దాతృత్వం: బలి ఇచ్చిన జంతువును పేదలకు మరియు బంధువులకు పంపిణీ చేస్తారు.

**ఆహారం:** బక్రీద్ పండుగలో, ముస్లింలు ప్రత్యేకమైన ఆహారాన్ని వండి, ఒకరినొకరు పంచుకుంటారు. బక్రీద్ పండుగ అనేది ముస్లింలకు ఒక ముఖ్యమైన మరియు పవిత్రమైన పండుగ, ఇది త్యాగం, దాతృత్వం దేవుడికి విధేయత యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది.

## ఆదిశంకరా విద్యా సంస్థలకు "డీమ్డ్ యూనివర్శిటీ" హోదా



**నెల్లూరు,జూన్6 ప్రభాతవార్త -విద్య** తమ విద్యాసంస్థలకు కేంద్ర ప్రభుత్వం డీమ్డ్ యూనివర్శిటీ హోదా ప్రకటించటం గర్వకారణమని ఆదిశంకర విద్యాసంస్థల ఛైర్మన్ వంకి పెంచలయ్య పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక మినర్వాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరులో 25 సంవత్సరాలక్రితం ఉన్నత ఆశయాలతో స్థాపించిన తమ సంస్థ అత్యున్నత విద్యాప్రమాణాలతో విద్యను అందిస్తున్న తమ కళాశాలలు అంచలు అంచలుగా అభివృద్ధి చెం దాయన్నారు. తొలుత నాక్,నాక్ ఏ గ్రేడ్‌తో పాటూ స్వయం ప్రతిపత్తి హోదాను సాధించటం జరిగిం దన్నారు. 25 సంవత్సరాల కృషి ఫలితంగా నేడు రాయలసీమ రీజియన్ పరిధిలో మెట్టమెదటి స్వయం ప్రతిపత్తి కలిగిన యూనివర్శిటీగా తమ విద్యాసంస్థలు ఆవిర్భవించాయని ఇది తమకెంతో గర్వకారణ మన్నా రు. విద్యా విధానంలో సరికొత్త ఒరవడిని ఆదిశంకరా డీమ్డ్ యూనివర్శిటీలో ప్రారంభించనున్నామన్నారు. గూడూరు తోపాటూ నూతన నెల్లూరు జిల్లాలోని అనేక ప్రాంతాలతోపాటూ బెంగుళూరు వంటి మహా నగరంలో కూడా తమ యూనివర్శిటీ శాఖలను అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్, వంటి అన్నీ కోర్సులను ప్రవేశ పెట్టి ఉత్తమ విద్యను అందించటమే తమ లక్ష్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం తమకు డీమ్డ్ యూనివర్శిటీగా ప్రకటించటంతో తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు. అలాగే మంచి మార్కులు సాధించి ఆర్థికంగా వెనుకబడిన విద్యారుదలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో 10శాతం సీట్లు వారికి కేటాయించటం జరుగుతుందన్నారు. తమ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు చదువు పూర్తి చేసుకునే లోపే ఉద్యోగులుగా మారాలని ప్రముఖ ఎన్ఎంసి కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని, గత 25 సంవత్సరాలుగా తమ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు అనేక కంపెనీలు, ఇతర దేశాలు, రక్షణ రంగాలు తదితర వాటిలో ప్రథమ శ్రేణిలోఉన్నారన్నారు. అందరూ తమను ఆదరించాలని ఆయన కోరారు. అనంతరం ఆదిశంకరా డీమ్డ్ యూనివర్శిటీ లోగోను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఏఓ రమణయ్య, ప్రిన్సిపాల్స్, ప్రొఫెసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్‌గా మెట్టుకూరి ధనుంజయ రెడ్డి బాధ్యతలు స్వీకరణ





**రాపూరు,జూన్6ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ గా మెట్టుకూరి ధనుంజయ రెడ్డి శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు. గతం లో ధనుంజయ రెడ్డి సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్‌గా పనిచేశారు. ఆయన తన పద వీకాలంలో బ్యాంకులో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఆయన సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు రెండవ పర్యాయం కూడా ఆయననే జిల్లా కేంద్ర సహకర్ బ్యాంక్ వన్ మెన్ కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. ఈ మేరకు జిల్లా సెంట్రల్ బ్యాంకు ప్రధాన కార్యలయంలో ఆయన పదవీ భాద్యతలు స్వీకరించారు. పదవీ భాధ్యతలు స్వీకరించిన మెట్టుకూరు ధనుంజయ రెడ్డిని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. రాపూరు మండల తెలుగుదేశం పార్టీ నాయ కులు పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్‌రెడ్డి, యువనాయకుడు చెన్ను అశోక్‌రెడ్డి, రాపూరు సొసైటీ ఛైర్మన్ చెన్ను బాస్కర రెడ్డి, నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధు సూధన్ రెడ్డి తదితరులు ప్రత్యేకంగా ఆయనకు శాలువా కప్పి,పూల బోకేలు ఆందజేసి అభినందనలు తెలి పారు. వీరితో పాటు జిల్లాలోని పలు మండలాలకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తది తరులున్నారు.

## నెల్లూరు రూరల్‌లో ప్రారంభమైన చంద్రన్న పల్లెపండుగ



**నెల్లూరు రూరల్, జూన్ 6, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ 18 గ్రామాలలో 11 కోట్ల రూ పాయల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు. వాడవాడలా అభివృద్ధి పను లు. కొనసాగు తున్నాయని తెలుగుదేశంపార్టీ రూరల్ ఎ మ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చెప్పారు. ఉదయం 8 గంట లకు గొల్లకందుకూరు, సజ్జాపురం, కొత్తవెల్లంటి, పాతవెల్లంటి కందమూరు గ్రామాలలో అభివృద్ధి పనులకు స్థానిక ప్రజలతో కలసి ప్రారంభోత్సవాలు చేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. గత ప్రభుత్వ విధానాలతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు పూర్తిచేసి, ప్రజలకు అంకితం ఇస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చాక నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పనుల జాతర కొనసాగుతుంది. అన్నిరకాలుగా ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు నడిపిస్తూ, మన కోసం కష్టం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రజలందరి ఆశీస్సులు ఉండాలి ఆకాంక్షించారు.

## రైతులకు కిసాన్ డ్రోన్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నెల్లూరు రూరల్, జూన్ 6, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీలో భా గంగా కిసాన్ డ్రోన్లను నెల్లూరు రూ రల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై అందించే కిసాన్ డ్రోన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి సత్యవాణి , నెల్లూరు రూరల్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ ప్రదీప్, టిడిపి నాయకులు తుళ్లూరు రామయ్య, చెన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, అన్నం సుధాకర్ గౌడ్, ప్రవీణ్, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల మేరకే కొత్త నిర్మాణాలు జరగాలి - కమిషనర్ వై.ఓ. నందన్



**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 5 ప్రభాతవార్త:** నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అనుమతుల మేరకు మాత్రమే నగరవ వ్యాప్తంగా కొత్త భవనాల నిర్మాణాలు జరిగేలా ప్రతి ఒక్క వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శి పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించా రు.వారాంతపు సమీక్షలో భాగంగా టౌన్ ప్లానింగ్ సిబ్బందితో నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమి షనర్ మాట్లాడుతూ సచివాలయ పరిధిలో నూతన భవన నిర్మాణాలు జరిగేందుకు ప్లానింగ్ కార్యదర్శులు పూర్తిస్థాయిలో సహకరించాలని, క్షేత్రస్థాయిలో ప్రతిరోజు పర్యటించి నిర్మాణాల పురోగతిని పరిశీలించాలని సూచించారు. అనుమతులకు విరుద్ధంగా నగరంలో నిర్మించిన అన్ని భవనాలకు చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. చార్జిషీట్లలో అన్ని వివరాలను సమగ్రంగా పొందుపరిచి, దాఖలా అనంతరం తీసుకోవాల్సిన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ఛార్జ్ షీట్ ఆధారంగా కోర్టు మంజూరు చేసిన సమన్లను అక్రమ నిర్మాణాల భవన యజమానులకు స్వయంగా అందజేయాలని కమిషనర్ ఆదే శించారు. సచివాలయం పరిధిలోని అనధికార లేఔట్లను నిర్మాణ స్థాయిలోనే గుర్తించి, అనుమతులు లేని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్లానింగ్ కార్యదర్శులు డి.పి.ఎమ్.ఎస్ లాగిన్లలో ఉన్న తమ అప్లికేషన్లను 24 గంటల్లో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న సమస్యలకు కూడా నిర్దేశించిన సమయంలోపు పరి ష్కారాలు అందించాలని కమిషనర్ ఆదేశించారు. నగరవ్యాప్తంగా పోస్టర్లు, ఫ్లెక్సీలు లేకుండా పర్య వేక్షించాలని, అనుమతులు లేని ప్రచార సామాగ్రిని వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. షాపు లు దుకాణాలకు సంబంధించిన అడ్వర్టైజ్మెంట్ బోర్డులకు పన్నులు విధించాలని కమిషనర్ ఆదేశించారు. నగరంలో నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం వారి అనుమతుల ప్రకారమే భవనముల నిర్మాణం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, నిర్మాణాలను పిల్లర్ల స్టేజిలోని గుర్తించి అనుమతుల ప్రకారం నిర్మించని సందర్భంలో వెంటనే నిర్మాణ పనులను నిలుపుదల చేయవలసినదిగా ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న భవనానికి సంబంధించి పట్టణ ప్రణాళిక విభాగం వారు మంజూరు చేసిన అనుమతులను నిర్మాణ ప్రదేశంలో కనిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధాన డ్రైన్ కాలువలపై ఎలాంటి ర్యాంపులు, మెట్లు తదితర నిర్మాణాలు జరగకుండా పర్యవేక్షించాలని, డ్రైను కాలువల పూడికతీత పనులకు అటువంటి నిర్మాణాలు అడ్డంకిగా మారకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, సెక్రటరీ శ్రీలక్ష్మి, సూపరింటెండెంట్ నరేంద్ర, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

